తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 79
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 02-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

# వరాల జల్లు కురిపించిన మోడీ




## తెలంగాణలో పసుపు బోర్డు.. ట్రైబల్ వర్శిటీ

తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. గత ఎన్నికల సమయంలో నిజమాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని బీజేపీ నేతలపై విమర్శలున్నాయి. ఈ క్రమంలో మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మహబూబ్‌నగర్ నుంచి 13,500 కోట్లతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇందులో జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులున్నాయి. ప్రధాని మోదీ నాగ్ పూర్ విజయవాడ ఎకనమిక్ కారిడార్ కు శంకుస్థాపన చేశారు. భారత్ పరియోజన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ విశాఖపట్నం కారిడార్ ను జాతికి అంకితం చేశారు. ఆయిల్ అండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టుతో పాటు హైదరాబాద్ రాయచూరు ట్రైన్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఆరు కొత్త భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు.

# సూర్యుడి వైపు ఆదిత్య అడుగులు



**జయభేరి, బెంగళూరు, అక్టోబరు 1**

ఆదిత్య ఎల్ 1 ప్రయోగంపై శనివారం ఇస్రో కీలక అప్డేట్ ఇచ్చింది. సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో 'ఆదిత్య ఎల్ 1' ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ ఉపగ్రహం లక్ష్యం దిశగా దూసుకెళ్తున్నట్లు ఇస్రో తెలిపింది. ఈ వ్యోమనౌక ఇప్పటికే భూమి నుంచి 9.2 లక్షల కిలోమీటర్లకుపైగా దూరం ప్రయాణించినట్లు ఇస్రో పేర్కొంది. ఈ క్రమంలోనే భూ గురుత్వాకర్షణ పరిధిని విజయవంతంగా దాటినట్లు వెల్లడించింది.ప్రస్తుతం లెగ్రేంజ్ పాయింట్ 1 దిశగా పయనిస్తున్నట్లు ఇస్రో చెప్పింది. 'ఎల్ 1' పాయింట్ భూమి నుంచి సూర్యుడి దిశగా సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. భూ గురుత్వాకర్షణ పరిధిని దాటి ఓ వ్యోమనౌకను ఇస్రో విజయవంతంగా పంపడం ఇది వరుసగా రెండోసారి. అంగారకుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన 'మార్స్ ఆర్బిటర్ మిషన్' మొదటిసారి ఈ ఘనత సాధించినట్లు ఇస్రో తెలిపింది. 'చంద్రయాన్3' విజయవంతం తర్వాత ఇస్రో 'ఆదిత్య ఎల్ 1'ను ప్రయోగించింది. సెప్టెంబరు 2న పీఎస్ఎల్‌వీసి57 వాహకనౌక నింగిలోకి విజయవంతంగా

మిగతా 2 లో

# జాతీయ రహదారులపై గొయ్యిలు లేని రోడ్లు



**జయభేరి, ముంబై, అక్టోబరు 1**

ఇండియా రోడ్లపై 'గొయ్యి' సమస్య ఇప్పటిది కాదు! ఈ గొయ్యిలతో ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతూనే ఉంటున్నారు. ఈ పాత్హోల్స్.. అనేక సందర్భాల్లో ప్రమాదాలకు కూడా కారణమవుతున్నాయి. ఈ వార్తలు ఎప్పుడు బయటకి వచ్చినా.. ప్రభుత్వంపై విమర్శలు వినిపిస్తూనే ఉంటాయి. ఇక ఇప్పుడు వీటిని కేంద్రం సీరియస్గానే తీసుకున్నట్టు కనిపిస్తోంది. ఈ విషయంపై కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరి నాటికి.. దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులపై ఉన్న గొయ్యిలను పూడ్చేస్తామని స్పష్టం చేశారు.కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో 1.46లక్షల మేర జాతీయ రహదారి నెట్వర్క్ ఉంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి.. రహదారులపై గొయ్యి సమస్య ఉండదని అంటున్నారు గడ్కరీ. ఈ మేరకు.. షార్ట్ టర్మ్ కాంట్రాక్ట్స్ ఇస్తున్నట్టు స్పష్టం చేశారు.దేశ జాతీయ రహదారులపై ఎలాంటి గొయ్యిలు ఉండకుండా

మిగతా 2 లో

# తెరపైకి మరోసారి ఓటుకు నోటు



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 1**

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన 'ఓటుకు నోటు' కేసు మరోసారి బ్యానర్ ఐటమ్‌గా నిలిచింది. ఈ కేసు సుప్రీంకోర్టు ముందుకు విచారణకు వచ్చింది. ఇప్పుడిదే తెలుగు రాష్ట్రాల్లో బిగ్ డిస్కషన్‌గా మారింది. 2014 తర్వాత తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఓటుకు నోటు కేసులో కదలిక వచ్చింది. ఈ నెల 4న సుప్రీం కోర్టు ఈ పిటిషన్ ను విచారణ చేయనుంది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబును కూడా ముద్దాయిగా చేర్చాలని వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణా రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను 4వ తేదీన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేయనుంది. ఓటుకు నోటు కేసును తెలంగాణ ప్రభుత్వం తగిన విధంగా దర్యాప్తు

మిగతా 2 లో

# మారుతున్న గులాబీ వాయిస్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 1**

బీఆర్ఎస్ నేతలు రూటు మార్చేస్తున్నారా ? అంటే అవుననే సమాధానం వస్తోంది. తెలంగాణ సెటిలైన సీమాంధ్ర ఓటర్లే లక్ష్యంగా అధికార పార్టీ పావులు కదుపుతోంది. గ్రేటర్ హైదరాబాద్ లోని 24 నియోజకవర్గాల్లో గెలుపోటములను శాసించే శక్తి సీమాంధ్ర ప్రజలకు ఉంది. వారు ఎటు వైపు మొగ్గు చూపితే...ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది. ప్రతి నియోజకవర్గంలో మెజార్టీ ఓటర్లు రాయలసీమ, ఆంధ్రా ప్రజలే ఉన్నారు. ఎన్నికల ముందు వారిని తమ వైపు తిప్పుకునేలా ప్రణాళికలు రచిస్తోంది. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మైలేజ్ పెరిగింది. ఆ పథకాల గురించే తెలంగాణ ప్రజలు చర్చించుకుంటున్నారు. కర్ణాటక గెలుపుతో తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీకి ఊపు వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో సీమాంధ్ర ఓటర్లను దూరం చేసుకుంటే మొదటికే మోసం వస్తుందని



గ్రహించింది. ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్... గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్టీఆర్ గురించి మాట్లాడారు. 9 ఏళ్లలో ఎన్నడూ నందమూరి తారక రామారావు గురించి ప్రస్తావనే చేయలేదు. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని, రాముడు, కృష్ణుడు ఎలా ఉంటారో తెలియదని, తమకు రాముడైనా, కృష్ణుడైనా ఎన్టీఆరే అని అన్నారు. తనకు తారక రామారావు పేరు ఉండటం చాలా సంతోషంగా ఉందని, తారక రామారావు పేరులోనే పవర్ ఉందన్నారు. ఎన్టీఆర్ శిష్యుడిగా కేసీఆర్ తెలంగాణ అస్తిత్వాన్ని దేశవ్యాప్తంగా చాటి చెప్పారని గుర్తు చేశారు. ఉన్నట్టుండి కేటీఆర్ రూటు మార్చేయడంపై ప్రజల్లో కొత్త చర్చ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ లోని మెజార్టీ వర్గంగా ఉన్న సీమాంధ్రులు కాంగ్రెస్ వైపు మళ్లితే, బీఆర్ఎస్ కు ఇబ్బందులేనని, అందుకే ఎన్టీఆర్ పై కేటీఆర్

మిగతా 3 లో

# బాల్కా సుమన్ కు మంత్రి పదవి

**జయభేరి, అదిలాబాద్, అక్టోబరు 1**

కాంగ్రెస్ పార్టీ ఒక్క ఛాన్స్ అడుగుతోందని, గతంలో 11 ఛాన్సులు ప్రజలు ఇచ్చారని.. 60 ఏళ్లలో ఏమీ చేయని మీరు ఇప్పుడు ఆరు గ్యారెంటీలతో కొత్త నాటకం మొదలుపెట్టారని పురపాలక, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. అంతకుముందు మంచిర్యాల జిల్లాలో 313 కోట్ల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు మంత్రి కేటీఆర్ చేశారు. బహిరంగ సభలో పాల్గొన్న మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను ప్రశంసించారు. మంత్రి అయితే భవిష్యత్తులో ఇంకా అద్భుతాలు చేస్తాడని బాల్క సుమన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాల్క సుమన్ గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. ఓయూ విద్యార్థిగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మంత్రులుగా ఉన్న వాళ్లు చేయని పనులను నియోజకవర్గానికి బాల్క సుమన్ చేసి చూపించారని చెన్నూరు ఎమ్మెల్యేను కేటీఆర్ కొనియాడారు. బాల్క సుమన్ భవిష్యత్తులో మంత్రి అవుతారంటూ హింట్ ఇచ్చారు కేటీఆర్. బాల్క సుమన్ ఎమ్మెల్యేగా ఉంటేనే ఇన్ని పనులు చేస్తున్నారని, భవిష్యత్తులో మంత్రి అయితే మరిన్ని అద్భుతాలు చేస్తాడని కొనియాడారు.70 లక్షల రైతుల ఖాతాల్లో 73 వేల కోట్లు జమ చేశామన్నారు. 24 గంటల కరెంట్ ఇస్తలేమని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటున్నారు.రైతులు చనిపోతే పట్టించుకోని కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఇక్క ఛాన్స్ అంటూ కొత్తగా పాలన కోసం ఎదురుచూస్తున్నారా అని ప్రశ్నించారు. 60 ఏళ్లలో మీరు చేయని పనులు, మేం 10 ఏళ్ల పాలనలో చేశామన్న కారణంగా బీఆర్ఎస్ నేతల్ని అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. అంతకుముందు మంత్రి కేటీఆర్ కు



మంచిర్యాల జిల్లాలో ఘన స్వాగతం లభించింది. మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా..మందమర్రి మున్సిపాలిటీలో రూ.500 కోట్లతో మందమర్రి మండలం శంకరపల్లి వద్ద నిర్మించే పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజ చేశారు. ఆపై మందమర్రి పట్టణంలో కోటి రూపాయలతో నిర్మించిన కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనం, 2 కోట్లతో మందమర్రి పట్టణంలో నిర్మించిన సమ్మక్క సారలమ్మ మహిళా భవన్, 5 లక్షలతో నిర్మించిన బతుకమ్మ గ్రౌండ్ , రూ.29.68 కోట్లతో మందమర్రి పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు.




# గాంధీ జయంతి రోజే దళితబంధు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 1**

అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దళిత బంధు రెండో విడత కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. రెండో విడతలో భాగంగా అర్హుల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. స్థానిక ఎమ్మెల్యేలతో పాటు ఒక్కో నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం తెలంగాణలోని 72 నియోజకవర్గాల్లో 50 వేల దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. 2021లో హుజూరాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారు. రెండో దశలో నియోజకవర్గానికి 1100 మంది చొప్పున హుజూరాబాద్ మినహా 1,30,000 కుటుంబాలకు ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 72 నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ మొదలైంది.

ప్రభాత జయభేరి jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## సూర్యుడి వైపు ఆదిత్య అడుగులు

దూసుకెళ్లింది. ఆదిత్యఎల్ 1లో మొత్తం ఏడు పేలోడ్లు ఉన్నాయి. 'లెగ్రేంజ్ పాయింట్ 1' వద్ద భూమి, సూర్యుడి గురుత్వాకర్షణ బలాలు సమానంగా ఉంటాయి. అక్కడి నుంచి ఉపగ్రహాలు నిరంతరం సూర్యుడిని కనిపెట్టుకోవటానికి వీలుంటుంది.సూర్యుడి అవుటర్ మోస్ట్ పార్ట్ ని కొరోనా అంటారు. ఈ కొరోనా సూర్యుడివెలుగులో మనకు అస్సలు కనిపించదు. ఏవైనా స్పెషల్ ఇన్స్ట్రుమెంట్స్ తోనే చూడాల్సి ఉంటుంది. సో ఆదిత్య ఎల్ 1 లో 170 కిలోల బరువు ఉండే ఈ VELC ఇన్స్ట్రుమెంట్ చాలా ఇంట్రెస్టింగ్ ఎక్స్ పెరిమెంట్ చేస్తుంది అదేంటంటే...సూర్యగ్రహణాన్ని ఆర్టిఫీషియల్ గా సృష్టిస్తుంది. సూర్యుడికి మొత్తం ఎదురుగా వెళ్లటం ద్వారా నీడను సృష్టించి కొరోనోగ్రాఫ్ ను తయారు చేస్తుంది. అంటే సూర్యుడు నిరంతం మండుతూ ఉంటాడు కదా. ఇలా ఎప్పుడూ కూడా సూర్యుడి నుంచి మాస్ ఎజెక్షన్స్ అవుతూ ఉంటాయి. సో అవి ఎలా వస్తున్నాయి ఏంటీ లాంటివి మ్యాపింగ్ చేయటంతో పాటు సూర్యుడి మాగ్నటిక్ ఫీల్డ్ మీద కూడా ఓ అంచనాకు వచ్చేందుకు అవకాశం లభిస్తుంది.దీన్నే సూట్ పేలోడ్ అంటున్నారు. ఇది 35 కిలోల బరువు మాత్రమే ఉండే ఓ చిన్న టెలిస్కోప్. ఇది సూర్యుడిని 200400 నానో మీటర్ వేవ్ లెంత్ రేంజ్ నుంచి గమనిస్తుంది.11 వేర్వేరు ఫిల్టర్లను వాడుతూ సూర్యుడి డిఫరెంట్ లేయర్స్ ను ఫోటోలు తీస్తుంది. సూర్యుడి మీద ఏర్పడే తుపాన్లు విశ్వానికి ప్రమాదం అని శాస్త్రవేత్తల్లో ఓ ఆందోళన. అందుకే సూర్యుడి కొరోనాలో జరుగుతున్న మార్పులు, ఆ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ అనేది ఎలా జరుగుతుందో తెలుసుకోవటం అవసరం. సౌర కుటుంబంలో ఇన్నిగ్రహాలను, వాటి చందమామలను తన చుట్టూ తిప్పుకోగలుగుతున్న ఆ అతి పెద్ద అయస్కాంత క్షేత్రం లక్ష్యంగా పరిశోధనలు చేయటం ఈ మాగ్నటో మీటర్ పని.ఒక్కసారి ఎల్ 1 ఫేజ్ కి చేరుకున్న తరవాత ఆదిత్య ఎల్ 1 ఇంజిన్ల సాయంతో పాథ్ మార్చుతారు. అక్కడి నుంచి క్రమంగా ఎల్ 1 Halo Orbitలోకి ప్రవేశిస్తుంది. ఆ పాయింట్ వద్దే ఇది స్టేబుల్ గా ఉంటుంది. సరిగ్గా ఈ పాయింట్ వద్ద భూమి గురుత్వాకర్షణ శక్తి, సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి బ్యాలెన్స్ అవడం వల్ల ఆదిత్య L1 అక్కడే స్థిరంగా ఉంటుంది. అయితే...సైంటిస్ట్ లు చెబుతున్న వివరాల ప్రకారం...అది అక్కడ స్టేబుల్ గా ఉండకుండా చాలా నెమ్మదిగా కదులుతుంది. అక్కడి నుంచే సూర్యుడికి సంబంధించిన కీలక వివరాలు సేకరిస్తుంది. రోజుకి 14 వందలకు పైగా ఫోటోలు తీసి పంపుతుంది. లగ్రాంజియన్ పాయింట్ కి చేరుకున్న తరవాత (VELC) సాయంతో అక్కడి నుంచి ఫోటోలు పంపనుంది ఆదిత్య ఎల్ 1. రోజుకి 1,440 ఫోటోలు పంపుతుందని ఇస్రో ప్రకటించింది. ఈ ఫోటోల ద్వారా సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు వీలవుతుంది. ఆదిత్య ఎల్ 1లో అతి పెద్ద పే లోడ్ VELC.

## రహదారులపై గొయ్యిలు లేని రోడ్లు

చూసుకునేందుకు కేంద్రం ఓ పాలసీని రూపొందిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ రహదారుల నెట్వర్క్..ఇండియా సొంతం. కాంట్రాక్టర్స్ సాయంతో ఈ నెట్వర్క్ను ఎన్హెచ్ఏఐ (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా) నిర్మిస్తుంది, నిర్వహిస్తుంది," అని నితిన్ గడ్కరీ అన్నారు.ఈ గొయ్యిలు.. రోడ్ల నిర్మాణంలో ఉపయోగించే పద్ధతి బట్టి ఉంటాయి. ఇండియాలో హైవేలను మూడు పద్ధతుల్లో నిర్మిస్తారు. బీఓటీ (బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్ఫర్), ఈపీసీ (ప్రొక్యూర్మెంట్ అండ్ కన్స్ట్రక్షన్), హెచ్ఏఎం (హైబ్రీడ్ యాన్యుటీ మోడల్). ఈపీసీ మార్గంలో రూపొందించిన రహదారులను కేంద్రం నిర్వహిస్తుంది. టోల్ను కలెక్ట్ చేస్తుంది. "బీఓటీ రోడ్లు చాలా పర్ఫెక్ట్గా ఉంటాయి. వాటి గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఈపీసీ మార్గంలో రూపొందించే రోడ్లను ఎప్పటికప్పుడు మెయిన్టైన్ చేస్తూ ఉండాలి. అందుకే వీటి నిర్వహణ కోసం షార్ట్ టర్మ్ కాంట్రాక్ట్స్ ఇవ్వాలని చూస్తున్నాము," అని నితిన్ గడ్కరీ అన్నారు.ఈ వార్త విన్న నెటిజన్లు.. 'మాములు రోడ్లను కూడా బాగు చేస్తే బాగుండు!' అని అంటున్నారు. మరి మీరేమంటారు? ఏడాది చివరి నాటికి.. జాతీయ రహదారులపై ఉన్న 'గొయ్యి' సమస్యను పరిష్కరించడం సాధ్యమేనా?

## తెరపైకి మరోసారి ఓటుకు నోటు

చేయడంలేదని, ఛార్జిషీటు సరిగ్గా దాఖలు చేయలేదని, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసు సహా వరుస కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఇప్పుడు ఈ కేసు కూడా తోడైంది. డెవలప్మెంట్ స్కామ్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ను కొట్టివేయాలని కోరుతూ చంద్రబాబు నాయుడు వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ అక్టోబర్ 3వ తేదీన సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనల అనంతరం ఈ పిటిషన్ను విచారించడానికి ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కేసు బెంచ్ ముందుకు వస్తుందనగా..చంద్రబాబుకు మరో పెద్ద చిక్కు వచ్చిపడింది. అదే ఓటు కు నోటు కేసు. ఈ కేసును విచారించాలంటూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఓటు నోటు కేసులో దాఖలైన పిటిషన్పై అక్టోబర్ 4వ తేదీన విచారణ జరుగనుంది. ఒకవైపు స్కిల్ డెవలప్మెంట్ స్కామ్లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ని, రిమాండ్ రిపోర్ట్ను క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు వేసిన పిటిషన్ 3న విచారణకు రానుండగా.. ఆ మరుసటి రోజే ఓటుకు నోటు కేసు కూడా విచారణకు వస్తోంది. తెలంగాణలో ఎలాగైనా కాంగ్రెస్ను అధికారంలోకి తేవాలని ఫుల్ జోష్మీదున్న రేవంత్.. రాష్ట్రం మొత్తం కలియదిరుగుతూ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెంచుతున్నారు. ఆయా పార్టీల నుంచి నేతలను కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారు. ఇలాంటి తరుణంలో 'ఓటుకు నోటు కేసు' సుప్రీంకోర్టులో విచారణకు రావడం.. రేవంత్లో ఇంటర్నల్గా టెన్షన్ క్రియేట్ చేస్తోందని టాక్. ఓటుకు నోటు కేసులో ఆరోపణలు ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లి వచ్చారు రేవంత్ రెడ్డి. ఇప్పుడు ఈ కేసు సుప్రీం కోర్టులో విచారణకు వస్తుండటంతో ఏం జరుగుతుందో? అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. వాస్తవానికి ఓటుకు నోటు కేసుపై సీబీఐ విచారణ చేయించాలంటూ ఆళ్ల రామకృష్ణా రెడ్డి తన పిటిషన్లో పేర్కొన్నారు. మరి ఆ అభ్యర్థన ప్రకారం.. కేసును సీబీఐ విచారణకు అప్పగిస్తారా? లేక సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తుంది? అనేది ఇప్పుడు రేవంత్ వర్గంలో టెన్షన్ ను క్రియేట్ చేస్తోంది. ఏది ఏమైనా.. వరుస కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న చంద్రబాబుకు ఇది మరింత ఇబ్బంది కలిగించే అంశం కాగా.. తెలంగాణలో తమదే అధికారం అంటూ ఫుల్ జోష్లో ఉన్న టీపీసీసీ చీఫ్ రేవంత్కు స్పీడ్ బ్రేకర్లా మారనుందనేది టాక్.



## పవిత్రమైన లడ్డు తో కార్పొరేటర్ హరి శంకరన్న

✍ జయభేరి, మేడిపల్లి :

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ శ్రీ సాయి ఎన్క్లేవ్ అశోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నిమర్జన కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తొమ్మిది రోజులు స్వామి వారి పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డును 1,33,000 రూ. లకు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ పవిత్రమైన లడ్డును కార్పొరేటర్ కి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు అందరూ కలిసి అందించారు. ఈ పూజ కార్యక్రమంలో శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరాల జల్లు కురిపించిన మోడీ

## తెలంగాణలో పసుపు బోర్డు, ట్రైబల్ వర్శిటీ

✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 1



తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. గత ఎన్నికల సమయంలో నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని బీజేపీ నేతలపై విమర్శలున్నాయి. ఈ క్రమంలో మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంతకుముందు మహబూబ్నగర్ నుంచి 13,500 కోట్లతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇందులో జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులున్నాయి. ప్రధాని మోదీ నాగ్ పూర్ విజయవాడ ఎకనమిక్ కారిడార్ కు శంకుస్థాపన చేశారు. భారత్ పరియోజన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ విశాఖపట్నం కారిడార్ ను జాతికి అంకితం చేశారు. ఆయిల్ అండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టుతో పాటు హైదరాబాద్ రాయచూరు ట్రైన్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఆరు కొత్త భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు.పాలమూరులో బీజేపీ ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కరోనా వ్యాప్తి తర్వాత ప్రపంచానికి పసుపు గొప్పదనం తెలిసిందన్నారు. దాంతో పలు దేశాలలో పసుపుపై పరిశోధనలు పెరిగాయని తెలిపారు. దేశంలో అత్యధికంగా తెలంగాణలో పసుపు ఉత్పత్తి అవుతుందని తెలిసిందే. రాష్ట్రంలో పసుపు రైతులకు ప్రయోజనం కలుగుతుందని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ప్రధాని మోదీ ప్రకటించారు. రైతుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు. తెలంగాణకు కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేస్తున్నట్లు మోదీ వెల్లడించారు. రూ.900 కోట్ల వ్యయంతో ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ పేరుతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాజాగా చేపట్టిన వేల కోట్ల పనులతో ఎన్నో వేల మందికి ఉపాధి దొరుకుతుందని, ప్రయోజనం కలుగుతుందన్నారు. మరోవైపు తెలంగాణలో పలు జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టామని, వాటికి నిధులు అందిస్తున్నామని చెప్పారు. హైవేల నిర్మాణంతో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగిందన్నారు. హన్మకొండలో నిర్మించే టెక్స్టైల్ పార్క్ తో వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వరంగల్ - ఖమ్మం - విజయవాడ హైవే పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. కృష్ణపట్నం హైదరాబాద్ మల్టీ ప్రొడక్ట్ పైప్లైన్ను ప్రారంభించారు ప్రధాని మోదీ. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కొత్త భవనాలు ప్రారంభించారు. హసన్పర్తపల్లి హెచ్పీసీఎల్ ఎల్పీజీ పైప్ లైన్ జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. సూర్యాపేట - ఖమ్మం జాతీయ రహదారిని జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. దేశంలో నిర్మించే 5 టెక్స్టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించాం అన్నారు.

అంతకుముందు మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ప్రధాని మోదీకి గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఎప్పటిలాగే సీఎం కేసీఆర్ ప్రధాని పర్యటనకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేసీఆర్ వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్నారని మంత్రి కేటీఆర్ ఇటీవల తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ గా శంకుస్థాపనలతో పాటు కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించారు.

# పార్టీ శ్రేణులతో దిశానిర్దేశం

✍ జయభేరి, ఉప్పల్ :



ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి రాబోయే ఎన్నికల దృష్ట్యా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఈ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నాయకుల, కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడతానని తెలియజేశారు. ఉప్పల్ నియోజక వర్గంకు సంబంధించి జనాభా ప్రాతిపదికన అవసరమైన వంద పడకల ఆసుపత్రిని, మరో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లో ఉన్నానని అదేవిధంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని పార్టీ శ్రేణులు అధ్యధిక మెజారిటీతో గెలిపించాడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే పదవిలోకి రాకముందే డైమండ్ హిల్స్ కాలనీ, న్యూ నరసింహ నగర్, తిరుమల నగర్ ఎక్స్టెన్షన్ కాలనీలను రైల్వే జోన్, ఓపెన్ జోన్ల నుండి రెసిడెన్షియల్ జోన్ గా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోకు కృషి చేసిన బండారి లక్ష్మారెడ్డి కి పార్టీ శ్రేణులు, ఆయా కాలనీల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో బండారు లక్ష్మారెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, BRS నాయకుడు జంపాల్ రెడ్డి, వంజరి ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఈ సేవ విజయవంతం

✍ జయభేరి, ఉప్పల్ :




చిలికానగర్ డివిజన్లో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి, సిఐఎస్ఎఫ్ యూనిట్, ఎన్ఎఫ్సి హైదరాబాద్ వారితో కలిసి డివిజన్లోని వివిధ ప్రాంతాలలో బ్యాంకు కాలనీ పార్కు, పరిసర ప్రాంతాలు, ఆదర్శనగర్ ఓపెన్ గ్రౌండ్లో, చిల్కానగర్ శివాలయ ప్రాంతంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, శానిటేషన్ డి ఈ చందన, సిఐఎస్ఎఫ్ రోహిత్ కఠినయర్ Dy ఇన్స్పెక్టర్ జనరల్ DAE1 HQrs ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిఐఎస్ఎఫ్ పారా మిలటరీ 100 మంది ఆర్మీ జవాన్లు, జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ, ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి ఈ ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ... సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని చిల్కానగర్ డివిజన్ లోని వివిధ ప్రాంతాలు అన్నిటిని శుభ్రం చేయడం జరిగిందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతినెల ఒకసారి జరపాలని, ప్రజలకు కూడా అవగాహన కల్పించే విధంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని మనమందరం కూడా స్వచ్ఛత ఈ సేవ అనే కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కూడా వారు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో cisf జై శంకర్ సింగ్ dy కమాండెంట్, AP మనోజ్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ ఇందిరా, కాలనీ అసోసియేషన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, శానిటేషన్ సిబ్బంది, పారా మిలటరీ జవాన్లు మొదలగు వారు పాల్గొన్నారు.

# పవిత్రమైన లడ్డు వేలంపాట

✍ జయభేరి, మేడిపల్లి :



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ విహరిక కాలనీ అశోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నిమర్జన కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి పాల్గొన్నారు. స్వామి వారి పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డును 1,05,000 నాయిని గోపదేవి రవిందర్ రెడ్డి కుటుంబం దక్కించుకున్నారు. ఈ పవిత్రమైన లడ్డును కార్పొరేటర్, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు అందరూ కలిసి అందించారు. అలాగే గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన లడ్డు లక్కీ డ్రా టోకెన్ ద్వారా లడ్డును దక్కించుకున్న శ్రీ సాయి కాలనీ వాస్తవ్యులు తునికి భానుప్రకాశ్ కి అందించారు. ఈ పూజ స్వామి వారి శోభాయాత్ర కార్యక్రమంలో విహరిక కాలనీ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, పెద్దలు, మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు, 25వ డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లు ప్రతినిత్యం ప్రజా సేవ

✍ జయభేరి, వికారాబాద్ :

పరిగి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ధర్నా నిర్వహిస్తున్న ఆశావర్కర్ల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకి సేవలు అందిస్తున్నవారు.. ప్రజలకు, ఆసుపత్రులకు వారధిగా ఉన్నవారు ఆశా వర్కర్లు. ప్రతినిత్యం ప్రజాసేవ చేస్తున్నారు. ఏ.ఎన్.ఎం, సెకండ్ ఏ.ఎన్.ఎం లు ఏం పనులు చేస్తున్నారో వీరు కూడా అన్ని పనులు చేస్తున్నారు. వారు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతం పెంచమని అడుగుతున్నారు. కుటుంబ సభ్యులకు వైద్యం అందించేందుకు హెల్త్ కార్డు ఇవ్వమని అడుగుతున్నారు. ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్, కంపాషినెట్ అపాయింట్ ఇవ్వమని అడుగుతున్నారు. 10 లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అడుగుతున్నారు. అన్నిటికంటే ముందు ఉద్యోగ భద్రత కల్పించండి అని కోరుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఆరోగ్య సూచికలు ఎంత ఉన్నాయో ఆస్థాయిలో తెలంగాణ నిలబడడానికి కారణం అయిన ఆశావర్కర్లను మాత్రం కెసిఆర్ పట్టించుకోవడం లేదు. వీరి జీవితాల్లో కెసిఆర్ తొంగి చూడని దౌర్భాగ్య స్థితి. సమ్మె చేస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తాం అని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు తప్ప వీరికి ఎం కావాలి అని ఆలోచన చేసే సోయి, జ్ఞానం లేదు. చిన్న వర్కర్లు అని, వారేం చేస్తరులే అని అహంకారంతో మంత్రులు పట్టించుకోవడం లేదు. మనుషుల పట్ల వారు వ్యవహరిస్తున్న తీరు ఖండించతగింది. ప్రభుత్వం భేషజాలకు పోకుండా వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న. సమ్మె చేసిన సెకెండ్ ఏ.ఎన్.ఎం, కార్యదర్శులు, VRA, VRO, ఆర్టీసి కార్మికులు, అంగన్ వాడి టీచర్లు, ఆశా వర్కర్లు ఎవరు సమ్మె చేసినా ఈ ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదు. చిన్న వారు అని పట్టించుకోవడం లేదేమో కానీ.. సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారు. మా ఓట్లతో గెలిచారు అని మర్చిపోవద్దు. ఆశా వర్కర్లను మంత్రి పిలిచి చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నా అని అన్నారు.

## బోడుప్పల్ నగర పాలక సంస్థ లో మంత్రి పర్యాటన



✍ జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పర్యాటనలో భాగంగా మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 16వ డివిజన్ భవాని నగర్ లో 30 లక్షలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించి, అనంతరం స్వచ్ఛత కార్యక్రమంలో శ్రమధానం చేశారు. 15వ డివిజన్ లోని రాజలింగం కాలనీ, మహాలక్ష్మి నగర్, సూరజ్ నగర్, టెలిఫోన్ కాలనిలో 2 కోట్ల 56 లక్షలతో సి సి రోడ్డు, 4వ డివిజన్ గ్రీన్ సిటీ కాలనీ, శ్రీలక్ష్మి కాలనిలో 68 లక్షలతో సి సి రోడ్డు, 3వ డివిజన్ RTC కాలనిలో 50 లక్షలతో సి సి రోడ్డు, 2వ డివిజన్ 85 లక్షలతో కనకదుర్గ కాలనిలో సి సి రోడ్డు ప్రారంభించారు. తదుపరి మిలా దున్ నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల్తో కలిసి వేడుకలో పాల్గొని అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన విభాగం పాల్గొని విజయవంతం చేశారు.

## ఉప్పల్ ఇండూర్ స్టేడియం లో బ్యాడ్మింటన్ పోటీలు



✍ జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ జిహెచ్ఎంసి ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ముఖ్య అతిథులుగా చిలుక నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. పోటీల అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులు, విన్నెర్స్ నవీన్, ASRV రాజు. 1st రన్నెర్స్ భారత్ - సతీష్, 2nd రన్నెర్స్ శ్రీధర్ - మధు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ... క్రీడలు ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడా ఆడడం అలవాటు చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా జిహెచ్ఎంసి లో ఎన్నో స్టేడియంలు కట్టి క్రీడాకారులకు ఎన్నో రకాలుగా ప్రోత్సహిస్తుందని, దాని నిదర్శనమే తెలంగాణ రాష్ట్రానికి ఒలంపిక్స్ లో కానివ్వండి, ఇంటర్నేషనల్ క్రీడా పోటీల్లో బహుమతులు పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, బాణాల నారాయణరెడ్డి, శ్యామ్, బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రభాత
jayabheridaily.com
జయభేరి


# పీర్జాదిగూడ మున్సిపాలిటీ ఆదర్శం

- స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం
- తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే 100శాతం వేరు చేస్తున్న నగరం పీర్జాదిగూడ
- ఇతర మున్సిపాలిటీలు రోల్ మోడల్ గా తీసుకోవాలి
- పీర్జాదిగూడలో నిర్వహించిన 'స్వచ్ఛతా హీ సేవా'లో పాల్గొన్న... మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ ఫమేలా సత్పతి
- మేయర్ జక్క వెంకట్ రెడ్డితో పాటు కమిషనర్, పాలకవర్గ సభ్యులను అభినందించిన ఫమేలా సత్పతి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శవంతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పీర్జాదిగూడ లో ప్రజల భాగస్వామ్యంతో 100 శాతం చెత్త సేకరణ చేస్తుండటం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లి చెరువు వద్ద ఉదయం 10 గంటలకు 'స్వచ్ఛతా హీ సేవా' (ఏక్ తారీక్‌ఏక్ గంట ఏక్ సాత్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీడీఎంఏ పమేలా సత్పతి మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటి సారిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కు రావడం జరిగిందని తెలిపారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ 100 శాతం జరుగుతుండటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేస్తుండటం మంచి పరిణామం అన్నారు. స్వచ్ఛ కార్మికుల శ్రమను ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు.

**పీర్జాదిగూడ రోల్ మోడల్...**

మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ నమ్య, కార్పోరేటర్లు, అధికారులతో కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్మించిన సమీకృత వ్యర్థ పదార్థాల శుద్దీకరణ పార్కు (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు)ను, సమీకృత వైకుంఠదామంను పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సాధారణంగా చెత్త నిర్వహణ మున్సిపాలిటీలకు ఒక సవాల్ అన్నారు. కానీ చెత్త నిర్వహణలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ సక్సెస్ అయ్యిందన్నారు. ముఖ్యంగా తడి, పొడి చెత్తను ఇండ్ల వద్దనే వేరు చేసి సేకరించడం




తో పాటు సేకరించిన చెత్తను తడి చెత్త నుండి సేంద్రీయ ఎరువును, పొడి చెత్త ను రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగిస్తుండటం గొప్ప విషయం అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బ్రికెట్, స్క్వీజింగ్ మిషన్ల విధానంను రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలు కూడా అనుసరించాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి సీడీఎంఏ పమేలా సత్పతికి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు చెరుకు పెంటయ్య, బండారి రవీందర్, బండి సతీష్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, మున్సిపల్ అధికారులు, ఉమాకాంత్, చీఫ్ మేనేజర్, ఐటీసీ, మురళి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మరి NGO, సుధా పోలేని, ప్రాజెక్ట్ మేనేజర్, WOW, సత్య శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్, ఐటీసీ, WOW స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, RO శ్రీనివాస్ రెడ్డి, AE బిక్షపతి, ఎన్విరార్నమెంట్ ఇంజనీర్ మురళి, ప్రజలు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం



**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి చెందిన వేణుగోపాల్ అనే ఆటో డ్రైవర్ ఆక్సిడెంట్ గురై మృతి చెందుతూ బాధపడడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు BRS నాయకుడు కటార్ల భాస్కర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సైనిక్ పూరి లోని BRS పార్టీ కార్యాలయం లో ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తమ పూర్తి మద్దతు ప్రకటించిన ఉప్పల్ BRSV నాయకులు.

**జయభేరి, కాప్రా**



సైనిక్ పూరి లోని BRS పార్టీ కార్యాలయం లో ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తమ పూర్తి మద్దతు ప్రకటించిన చర్లపల్లి డివిజన్ BRS పార్టీ, మహిళ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు

**జయభేరి, కాప్రా**



సైనిక్ పూరి లోని BRS పార్టీ కార్యాలయం లో ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి తమ పూర్తి మద్దతు ప్రకటించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిలు.

**జయభేరి, కాప్రా**

మొదటిపేజీ తరువాయి

## మారుతున్న గులాబీ

ప్రసంశలు కురిపించారని అంటున్నారు. రాష్ట్రంలో టీడీపీకి బలమైన నాయకత్వం లేకపోయినా, ఎంతో కొంత ఓటర్లు ఉన్నారని, అందుకే కేటీఆర్ కొత్త పల్లవి అందుకున్నారని చర్చ జరుగుతోంది. కేటీఆర్ తర్వాత పార్టీ సీనియర్ నేత అయిన మంత్రి హరీశ్ రావు సైతం చంద్రబాబు అరెస్టును తప్పుపట్టారు. ఈ వయసులో చంద్రబాబును అరెస్టు చేయడం దుదృష్టకరమని, ఆయన్ను అరెస్టు చేయడం మంచిది కాదన్నారు. ఏపీలో రెండు పార్టీల మధ్య యుద్ధం జరుగుతోందని, చంద్రబాబు అరెస్టుతో తెలంగాణకు సంబంధం లేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో రాజకీయ వివాదాలతో తెలంగాణకు సంబంధం లేదని, చంద్రబాబు ఏపీలో అరెస్టు అయ్యారని అక్కడ ర్యాలీలు, ధర్నాలు చేసుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ఆందోళనలు చేయకుండా తెలంగాణలో రాజకీయ రాద్ధాంతం చేస్తానంటే సరికాదని, పక్క రాష్ట్రం పంచాయితీలు ఇక్కడ తేల్చుకుంటారా ? అని ప్రశ్నించారు. మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు.

చంద్రబాబు జాతీయ స్థాయి నాయకుడని, హైదరాబాద్ పదేళ్లపాటు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని అని గుర్తు చేశారు. హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగులు నిరసన తెలిపితే తప్పేంటని ప్రశ్నించిన రేవంత్ రెడ్డి, ఏపీకి సంబంధించిన అంశాలపై ఇక్కడ నిరసన జరపొద్దని అంటే ఎలా అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమెరికాలో నిరసనలు జరిగాయని, తెలంగాణకు అమెరికాతో సంబంధం ఏంటని నిలదీశారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కమ్మ వారి ఓట్లు కావాలి కానీ కమ్మ వాళ్ళు హైదరాబాద్ లో నిరసన తెలిపితే అనుమతిని ఇవ్వవా అని రేవంత్ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టు విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలను సీమాంధ్ర సీరియస్ గా తీసుకున్నారు. ర్యాలీలకు అనుమతి ఇవ్వకపోవడంతో...తెలంగాణకు ఆంధ్రా ఏంటి సంబంధమని ప్రశ్నించడంతో సీమాంధ్ర ఓటర్లకు ఆగ్రహం తెప్పించింది. హైదరాబాద్ డెవలప్ మెంట్ లో సీమాంధ్ర ముఖ్యమంత్రులు, వ్యాపార వేత్తలు, రాజకీయ నేతలు, ప్రజల భాగస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగుల ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో వివాదం మరింత ముదిరింది. ఇదే సమయంలో రేవంత్ రెడ్డి సీమాంధ్ర ఓటర్లకు మద్దతు ఇవ్వడంతో బీఆర్ఎస్ పార్టీ అప్రమత్తమైంది. పార్టీ సీనియర్ నేతలు వరుసగా చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నారు. రెండ్రోజుల నుంచి పార్టీలోని కీలక నేతలంతా జగన్ ప్రభుత్వాన్ని తప్పుపడుతున్నాయి.

## అంతర్జాతీయ అహింసా దినోత్సవం

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ సాధారణంగా మహాత్మా గాంధీ అని పిలుస్తారు, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ నాయకుడు. అతను అక్టోబర్ 2, 1869న భారతదేశంలోని పోర్‌బందర్‌లో జన్మించాడు మరియు సాపేక్షంగా సంపన్న కుటుంబంలో పెరిగాడు. గాంధీ లండన్‌లో న్యాయశాస్త్రం అభ్యసించారు. తరువాత దక్షిణాఫ్రికాలో న్యాయవాదిగా పనిచేశారు, అక్కడ అతను జాతి వివక్ష, అన్యాయాన్ని ప్రత్యక్షంగా అనుభవించాడు. ఈ అనుభవాలు పౌర హక్కులు, న్యాయం కోసం పోరాడాలనే అతని నిబద్ధతను ప్రారంభించాయి. గాంధీ 1915లో భారతదేశానికి తిరిగి వచ్చారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం వాదిస్తున్న భారత జాతీయ కాంగ్రెస్‌లో త్వరలో ప్రధాన వ్యక్తిగా మారారు. అతను అహింసాత్మక శాసనోల్లంఘన, శాంతియుత నిరసనలను సామాజిక, రాజకీయ మార్పు కోసం తన ప్రాథమిక సాధనాలుగా ఉపయోగించాడు, దానిని అతను "సత్యాగ్రహం" లేదా సత్యం యొక్క శక్తి అని పిలిచాడు. సహాయ నిరాకరణ ఉద్యమం, శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పు మార్చ్ వంటి అనేక ఉద్యమాలు, ప్రచారాల ద్వారా గాంధీ జీవితం గుర్తించబడింది. సామాజిక మరియు రాజకీయ సంస్కరణలను సాధించడంలో కీలక సూత్రాలుగా స్వావలంబన, సరళత, అహింస యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ నాయకుడు,



అహింసా శాసనోల్లంఘన కోసం గట్టి న్యాయవాది అయిన మహాత్మా గాంధీ పుట్టినరోజు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న అంతర్జాతీయ అహింసా దినోత్సవాన్ని గాంధీ జయంతిగా జరుపుకుంటారు. ఈ రోజు సామాజిక, రాజకీయ మార్పును సాధించడంలో అహింస యొక్క శక్తిని గుర్తు చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా విభేదాలను పరిష్కరించడానికి, న్యాయాన్ని ప్రోత్సహించడానికి శాంతియుత ప్రతిఘటన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

మహాత్మా గాంధీ గౌరవార్థం ఐక్యరాజ్యసమితి (UN) అంతర్జాతీయ అహింసా దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ దినోత్సవాన్ని స్థాపించాలనే తీర్మానం జూన్ 15, 2007న ఆమోదించబడింది. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2, 2007న మొదటి అంతర్జాతీయ అహింసా దినోత్సవాన్ని పాటించారు. అంతర్జాతీయ అహింసా దినోత్సవ వేడుకలు దేశం నుండి దేశానికి మారుతూ ఉంటాయి, అయితే దాని ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా అనేక ముఖ్యమైన మార్గాల్లో గుర్తించబడింది. బ్రిటిష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం, స్వాతంత్ర్యం కోసం భారతదేశం యొక్క పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారు. సత్యాగ్రహ అని కూడా పిలువబడే అతని నాయకత్వం, అహింస తత్వశాస్త్రం భారత స్వాతంత్ర్య ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపింది. గాంధీ జయంతి కేవలం సంస్మరణ దినం కాదు ఇది ఆత్మపరిశీలన, ప్రేరణ, చర్య యొక్క రోజు. మహాత్మా గాంధీ నిలబెట్టిన అహింస, సత్యం, సరళత, సామాజిక న్యాయం యొక్క విలువలను మనలో ప్రతి ఒక్కరూ స్వీకరించాలని ఇది పిలుపునిస్తుంది. మనం ఆయన జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, మన దైనందిన జీవితాల్లో మరియు సమాజాలలో ఈ సూత్రాలను సమర్థిస్తూ, ఆయన వారసత్వపు జ్యోతులను అందజేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.



- ఆలేటి రమేశ్
ప్రజా సంబంధాల అధికారి, 9948798982

## నాచారం డివిజన్ కు బిఎల్ఆర్ భరోసా

**జయభేరి, ఉప్పల్ :**

ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డి ని ప్రకటించినందుకు నాచారం డివిజన్ లోని రహేజా అపార్ట్మెంట్స్ వారు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఒకప్పటి నాచారం కి ఇప్పుడు నేను చూస్తున్న నాచారానికి చాలా తేడా ఉందన్నారు. సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ కోసం నిరంతరం కృషి చేస్తూ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. నాచారం డివిజన్ లో ఇంకేమైన సమస్యలు ఉంటే అవన్నీ సాయిజెన్ శేఖర్ ద్వారా తప్పకుండా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. నాచారం డివిజన్ లో ఎవ్వరికి



ఏం సమస్య వచ్చినా స్థానిక కార్పొరేటర్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. రహేజా అపార్ట్మెంట్స్ సభ్యులు లక్ష్మారెడ్డి ని భారి మెజారిటీతో గెలుపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్, మాస శేఖర్, అయుబ్, జ్యోతిష్ జయన్, గిరిజనాయుడు, శిరీష్, సోలంకి, వి.సతీష్, వి.అనిల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈద్ మిలాద్ ఉన్ నబీ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు

**జయభేరి, ఉప్పల్ :**

ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాచకొండ కమీషనర్ డివిఎస్ చౌహాన్, ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు వెంకన్న, ఉపేందర్, స్థానిక నాయకులు సాయి కుమార్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరీ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## మి లాధ్ ఉన్‌నభీ వేడుకలు

**జయభేరి, ఉప్పల్ :**

మిలాధ్‌ఉన్‌నబీ పర్వదినం సందర్భంగా నాచారం డివిజన్ బాబానగర్ దర్గాలో నిర్వహిస్తున్న వేడుకలకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆరెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్, షేక్ మీర్, హాజి, షేక్ రఫిక్, బుచ్చన్, అంజి, బొడ్డు శివ, దాసరి కరుణ, ఉప్పల్ హరిప్రసాద్, టేకులపల్లి రాంచందర్, ఎన్.బల్ రాజ్ , సాయన్న, బాలు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం

**జయభేరి, కాప్రా :**


చర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ నగర్ ఫేస్ 2 కి చెందిన ఉపెందర్ చిన్న కుమారుడు శివ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందుతూ బాధపడడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు 10,000/ రూపాయాలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి కనకయ్య జనరల్ సెక్రెటరీ శివకుమార్, కోశాధికారి బాలకృష్ణ జాయింట్ సెక్రటరీ మహేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి బిఎల్ఆర్ ఆర్థిక సహాయం

**జయభేరి, కాప్రా :**

మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి చెందిన దండు లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందుతూ బాధపడడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు BRS నాయకుడు కటార్ల భాస్కర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గ్రీన్ సిటీ కాలనీలో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి మన కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 5 డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి, ఇతర కార్పొరేటర్లు, కాలనీ అధ్యక్షులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జయభేరి, మేడిపల్లి**



# టైగర్ నాగేశ్వరరావు
## రేణు దేశాయ్ ఫస్ట్ లుక్

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ ల క్రేజీ కాంబినేషన్ లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు' అక్టోబర్ 20న గ్రాండ్ గా విడుదల కానుంది. గ్రిప్పింగ్ టీజర్, చార్ట్ బస్టర్ పాటలతో టైగర్ నేషనల్ వైడ్ గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తుంది.తాజాగా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న రేణు దేశాయ్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో హేమలత లవణం అనే స్ఫూర్తిదాయకమైన పాత్రలో కనిపించబోతున్నారు రేణు దేశాయ్. ఓ పసిబిడ్డని పట్టుకున్నట్లు కనిపిస్తున్న ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా వుంది. అక్టోబర్ 3న ఈ చిత్రం ట్రైలర్ ని రిలీజ్ చేయనున్నారు మేకర్స్. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున ఈ చిత్రం నుంచి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలకు చార్ట్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ ఈ చిత్రంలో హీరోయిన్స్.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ మదీ ఐఎస్‌సి, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ కాగా, మయాంక్ సింఘానియా సహ నిర్మాత. తారాగణం: రవితేజ, నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, రేణు దేశాయ్, అనుపమ్ ఖేర్ తదితరులు



# భగవంత్ కేసరి సెకండ్ సింగిల్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషన్‌లో 'భగవంత్ కేసరి' ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా జరుగుతున్నాయి. టీజర్ నుంచి ఫస్ట్ సింగిల్ వరకు ప్రమోషనల్ మెటీరియల్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మాస్ ఫీస్ట్ తర్వాత, ఎమోషనల్ రైడ్ కోసం సిద్ధంగా ఉండండి. ఈ సినిమా నుంచి రెండో సింగిల్ ఉయ్యాలో ఉయ్యాలా అక్టోబర్ 4న విడుదల కానుంది. ఈ పాట భగవంత్ కేసరి బంధాన్ని నిర్వచిస్తుంది. పోస్టర్ లో బాలకృష్ణ నది ఒడ్డున కూర్చుని పాపతో సరదాగా గడుపుతున్నట్లు కనిపించింది. ఎస్ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ కథానాయికగా, నటిస్తుండగా శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. జాతీయ అవార్డు విన్నర్ అర్జున్ రాంపాల్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగు పెడుతున్నారు.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ సి రామ్ ప్రసాద్, ఎడిటర్ తమ్మి రాజు, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్. యాక్షన్ పార్ట్ కి వి వెంకట్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. గవంత్ కేసరి దసరా కానుకగా అక్టోబర్ 19న విడుదల




# వితంతువు కథలో..

అగ్ర కథానాయిక శృతిహాసన్‌కు ఈ ఏడాది బాగా కలిసొచ్చింది. సంక్రాంతి సీజన్‌లో వీరసింహా రెడ్డి, వాల్తేరు వీరయ్య చిత్రాలతో మంచి విజయాలను దక్కించుకుంది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా ఇంగ్లీష్ చిత్రం 'ది ఐ'. డాఫేష్మోన్ దర్శకత్వం వహించారు. పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో నామినేట్ అయిన ఈ చిత్రం తన కెరీర్‌లోనే ప్రత్యేకమని చెబుతున్నది శృతిహాసన్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఈ సినిమా గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ స్క్రీనింగ్స్‌లో దర్శకత్వం, సినిమాటోగ్రఫీ విభాగాల్లో నామినేట్ అయింది. లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చోటు దక్కించుకుంది. కోర్ఫ అనే దీవుల్లో ఈ సినిమాను చిత్రీకరించాం. 1980 దశకంలో కథ నడుస్తుంది' అని చెప్పింది. భర్త మరణించిన ద్వీపానికి అతని చితాభస్మంకోసం వెళ్లిన యువ వితంతువు కథ ఇది. సైకలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇదిలావుండగా ప్రభాస్ సరసన శృతిహాసన్ నటించిన 'సలార్' చిత్రం డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. నాని 'హాయ్ నాన్న' చిత్రంలో కూడా ఈ భామ కీలకమైన పాత్రను పోషిస్తున్నది.

# మ్యాక్స్ ఫ్యాషన్
## అతిపెద్ద బొమ్మల కొలువు

దక్షిణాదిలో మిలియన్ల మంది టీన్ హార్ట్‌త్రోబ్ ఫాన్స్ ఉన్న పాపులర్ తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు నమ్రతా శిరోద్కర్ కుమార్తె సితార ఘట్టమనేని అతిపెద్ద మానీక్విన్స్ బొమ్మల కొలువు ప్రారంభించారు. హైదరాబాద్, సెప్టెంబర్ 30, 2023: దుబాయ్ కేంద్రంగా కలిగిన ప్రముఖ అంతర్జాతీయ ల్యాండ్ మార్క్ గ్రూప్ రిటైల్ చైన్, మ్యాక్స్ ఫ్యాషన్ ఆంధ్ర మరియు తెలంగాణలో ఈ సంవత్సరము చివరి వరకు మా మాక్స్ ఫ్యాషన్ స్టోర్స్ 82 చేరనుంది. దసరా ఉత్సవాలు ఈరోజు ప్రారంభం కానుండగా, వినియోగదారులను ఆకర్షించడం, లేటెస్ట్ ఫ్యాషన్ల అతి తక్కువ ధర కె లక్ష్యంగా నెల రోజుల పాటు మ్యాక్స్ ఈ వేడుకను లకు సిద్ధమైంది. హార్ట్ ఆఫ్ హైదరాబాద్ ఉన్న కెపిహెచ్ బి నెక్సస్ మాల్‌లో 30 x 40 అడుగుల భారీ బొమ్మల కొలువును ప్రారంభించింది. దీనితో పాటుగా మ్యాక్స్ ఈ పండుగ సీజన్‌లో బహుమతులు కొన్ని వృద్ధాశ్రమాలు మరియు అనాథ శరణాలయాలను భాగస్వామ్యం చేసింది. పాపులర్ తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు మరియు నమ్రతా శిరోద్కర్ కుమార్తె సితార ఘట్టమనేని ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. సంయుక్తంగా వారు 150కి పైగా మానీక్విన్స్ ( బొమ్మలు ) తో కూడిన బొమ్మల కొలువును ఆవిష్కరించారు, ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేకమైన కథను వివరిస్తుంది మరియు మ్యాక్స్ యొక్క తాజా పండుగ కలెక్షన్ తో ఇవి అలంకరించబడ్డాయి. బహుమతులు ఇచ్చే సంప్రదాయాన్ని సజీవంగా ఉంచుతూ ఎన్జీవోల నుండి పిల్లలు మరియు వృద్ధుల కు దసరా కానుకలను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా ల్యాండ్‌మార్క్ గ్రూప్ మ్యాక్స్ ఫ్యాషన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ & మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే మాట్లాడుతూ, "అతిపెద్ద బొమ్మల కొలువు మరియు దసరా ఫెస్టివల్ ఆఫర్స్ ను ప్రారంభించడం ద్వారా, మా కస్టమర్‌లకు షాపింగ్‌కు మంచి సంతోషాన్ని అందించడమే మా ప్రయత్నం. రోజువారీ ఫ్యాషన్ కోసం సాంప్రదాయ మరియు లేటెస్ట్ ఫ్యాషన్ దుస్తులు అందించిడమే మా లక్ష్యం" అని అన్నారు. నగరంలో ఈ వేడుకను ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. హైదరాబాద్ మాకు చాలా ప్రత్యేకం ; తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని మా అమ్మకాలలో 64% ఈ నగరం నుండి వస్తున్నాయి. మేము మరింత మంది కస్టమర్లకు సేవలందించేందుకు మరియు వారి పండుగ వేడుకల్లో అంతర్భాగంగా మారేందుకు ఎదురుచూస్తున్నాము" అని మ్యాక్స్ ఫ్యాషన్ రీజినల్ బిజినెస్ హెడ్ పెద్దిరాజు ఆనంద్ రామ్ తెలిపారు.



# పద్మశ్రీ డా.అల్లు రామలింగయ్య
## కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అల్లు అయాన్

తెలుగు సినిమా గర్వించే లెజెండరీ సీనియర్ నటులు కీర్తి శేషులు పద్మశ్రీ డా.అల్లు రామలింగయ్య గారు. ఈరోజు ఆయన 101వ జయంతి. ఈ సందర్భంగా జూబిలీ హిల్స్ లోని అల్లు బిజినెస్ పార్క్ లో అల్లు రామలింగయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అల్లు అర్జున్ కుమారుడు అల్లు అయాన్ చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లు అయాన్ మాట్లాడుతూ "శ్రీ శ్రీ అల్లు రామలింగయ్య తాతా విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉంది. ఈ పుట్టినరోజున ఆయన మనతో లేకపోయినా.. ఆయన మంచి పనులు ఎప్పుడు మనతో ఉన్నాయి. తాత దీవెనలు మాపై ఎప్పుడూ ఉంటాయి" అని అన్నాడు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, సన్నిహితులు అల్లు రామలింగయ్య తో ఉన్న మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. వెయ్యి సినిమాలకు పైగా నటించి ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన గొప్ప నటులు అల్లు రామలింగయ్య. టాలీవుడ్ లో మూడు తరాల సినీ ప్రేక్షకులను ఆయన అలరించారు. తనదైన నటనతో యాభైయేళ్లపాటు సినిమాల్లో నవ్వుతూ నవ్విస్తూ యావత్ ప్రజానీకాన్ని అలరించిన అల్లు రామలింగయ్య తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం కల్పించుకున్నారు. సీనియర్ సివిల్ సర్వెంట్, రైల్వే ఉన్నతాధికారి రవి పాడి మాట్లాడుతూ ''సీనియర్ పబ్లిసిటీ డిజైనర్, రఘుపతి వెంకయ్య పురస్కార గ్రహీత ఈశ్వర్ ఆఖరి పెయింటింగ్ తో ఈ పుస్తకం కవర్ పేజీ రూపొందింది. త్రివిక్రమ్ చేతుల మీదుగా ఈ పుస్తకం తొలి ప్రతిని అందుకోవడం సంతోషంగా ఉంది. పులగం చిన్నారాయణ ఎంతో పరిశోధన చేసి... ఎంతో మందిని కలిసి విఠలాచార్య పై పుస్తకం తీసుకు వచ్చారు. తెలుగు సినిమా చరిత్రను అక్షరబద్ధం చేస్తున్న ఆయన మరిన్ని పుస్తకాలు తీసుకు రావాలని కోరుకుంటున్నా'' అని చెప్పారు. షేక్ జీలాన్ బాషా మాట్లాడుతూ ''జర్నలిజంలో ఉన్న నేను ఈ పుస్తకంతో పబ్లిషర్ గా అడుగు పెడుతున్నందుకు గర్వంగా ఉంది. సూపర్ స్టార్ కృష్ణ ఈ పుస్తకం కవర్ పేజీ ఆవిష్కరించారు. అదొక మర పురాని అనుభూతి. ఇప్పుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన త్రివిక్రమ్ గారికి థాంక్స్'' అని చెప్పారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com